# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 07-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 39 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ట్రంప్ విధానాలపై విదేశీ నగరాల్లోనూ నిరసనలు

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు

## భద్రాచలంలో కమనీయంగా
# సీతారాముల కల్యాణం...

### సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి



- రామ నామ స్మరణతో మార్మోగిన భద్రాద్రి
- వైభవంగా సీతారాముల కల్యాణం
- తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు
- వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు



భద్రాచలం,ఏప్రిల్6,(నిజం చెపుతాం) శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు.కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది



సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

## భూముల అమ్మకం
# రద్దు చేయాలి



- కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిరక్షణకు కేటీఆర్ పిలుపు
- పర్యావరణం ప్రమాదంలో పడిందని ఆందోళన
- ప్రభుత్వం పర్యావరణంపై దాడి చేస్తోందని విమర్శలు
- హెచ్‌సీయూ తరలింపు బెదిరింపులను ఖండిస్తున్నట్టు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్6,(నిజం చెపుతాం కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ విధ్వంసం జరుగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 400 ఎకరాలకు సంబంధించిన భూ వివాదం నేపథ్యంలో... కేటీఆర్ నేడు తెలంగాణ ప్రజానీకానికి, విద్యార్థి లోకానికి, పర్యావరణవేత్తలకు బహిరంగ లేఖ రాశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ఆందోళన వెలిబుచ్చారు.దాదాపు 400 ఎకరాల పచ్చని భూమి, వందలాది వృక్ష జాతులు, పక్షులు, జంతువుల ఆవాసం ప్రమాదంలో పడిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థిక లబ్ధి కోసం పర్యావరణాన్ని నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అడవిని కాపాడుకోవడానికి శాంతియుతంగా చేస్తున్న పోరాటానికి కేటీఆర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యార్థులపై నిందలు వేయడం, యూనివర్సిటీని తరలిస్తామని బెదిరించడం ప్రభుత్వ రియల్ ఎస్టేట్ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు.

## నీటి వాటాలపై ఏపీతో గట్టిగా తేల్చుకునేందుకు
# సిద్ధమైన తెలంగాణ




- సుదీర్ఘకాలంగా తెలంగాణ, ఏపీ మధ్య నీటి వాటాలపై వివాదం
- సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ భేటీ
- అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ

హైదరాబాద్,ఏప్రిల్6,(నిజం చెపుతాం) కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు.హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన
# సీఎం రేవంత్ రెడ్డి


- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్



## శ్రీలంక నుంచి తిరిగొస్తుండగా రామసేతు
# దర్శన భాగ్యం కలిగింది

- శ్రీలంకలో ముగిసిన ప్రధాని మోదీ పర్యటన
- ప్రత్యేక విమానంలో భారత్ కు తిరిగి రాక
- శ్రీరాముడు మనందరినీ ఐక్యం చేసే శక్తి అంటూ మోదీ ట్వీట్





ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ శ్రీలంక పర్యటన ముగించుకుని, తమిళనాడు వచ్చి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీలంక నుంచి ప్రత్యేక విమానంలో భారత్ చేరుకున్న ఆయన ఓ వీడియో పంచుకున్నారు. విమానంలో వస్తూ సముద్రంలోని రామసేతును చూశానని వెల్లడించారు. శ్రీలంక నుంచి తిరిగి వస్తుండగా... రామసేతు దర్శనం చేసుకునే అదృష్టం కలిగిందని తెలిపారు. దైవికంగా, యాదృచ్ఛికంగా... అయోధ్యలో బాలరాముడికి సూర్య తిలకం జరుగుతున్న సమయంలోనే ఇది చోటుచేసుకుందని వివరించారు.

## కారుణ్య మరణం కోసం రాష్ట్రపతికి
# లేఖ రాసిన యువతి...

- జైళ్ల శాఖలో పనిచేసే మహిళా అధికారిణిపై లైంగిక వేధింపులు.
- సూపరింటెండెంట్ ఉమేష్ కుమార్ సింగ్‌పై ఆరోపణలు
- తమ కుటుంబానికి రక్షణ కల్పించాలన్న అధికారిణి కుమార్తె

ప్రభుత్వ కార్యాలయంలో తల్లిపై జరుగుతున్న లైంగిక వేధింపులపై ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదని ఓ యువతి ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయం కోసం ఎదురుచూసి విసిగిపోయిన ఆమె, రాష్ట్రపతికి కారుణ్య మరణం కోసం లేఖ రాసింది.ఉత్తరప్రదేశ్ జైళ్ల శాఖలో పనిచేస్తున్న తన తల్లిని ఓ సీనియర్‌అధికారి లైంగికంగా వేధిస్తున్నాడని ఆమె ఆరోపించింది. ఈ విషయంపై ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆమె నిరాశ చెందింది. అధికారంలో ఉన్నవారితో పోరాడటం కష్టమని తెలిసినా, తన తల్లికి న్యాయం జరగాలని ఆమె కోరుకుంటుంది.వారణాసి డిప్యూటీ జైలర్‌గా పనిచేసిన మహిళ, జిల్లా జైలు సూపరింటెండెంట్ ఉమేష్ కుమార్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది.

# సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

# డిండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**- ప్రభుత్వ పాఠశాల ఉండగా-ప్రైవేటు పాఠశాల ఎందుకు దండగ - ప్రాధానోపాధ్యాయులు రామారావు**

డిండి(గుండ్లపల్లి) ఏప్రిల్06, నిజంచెపుతాండిండి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు (%వీరాూ%) చెందిన విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించి సత్తాచాటారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఐదవ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో పాఠశాలకు చెందిన పది (10) మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి సీట్లు సాధించడం జరిగింది సీట్లు సాధించిన వారిలో కుకూడాల తేజశ్రీ, బుషిపాక విశాల్, ఏం.డి మొయిన్, అవుట తేజ శ్రీ, నీరటి శాన్వి, కొండపల్లి పల్లవి, గంధం జశ్వంత్, రామవత్ కావ్య, గుండామోని అశ్విత, షేఖ్ సోఫియాన్ ప్రతిభ కనపరచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు సందీప్, షహీన్, బుజ్జిరాణి, శ్వేత, తరుణ్, ఆంజనేయులు మరియు గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

# ఆలేరు లో బీ.జే.పీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ




ఆలేరు ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం లో పట్టణఅధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్,జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ జిల్లా నాయకులు సముద్రాల శ్రీనివాస్,మర్రెడ్డి నరసింహారెడ్డి,ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి కృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు కుడికాల మురళి,కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు,ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుక్కరాజు,పట్టణ నాయకులు అయిలి సందీప్ గౌడ్,తోట ప్రశాంత్,జూకంటి సంపత్,కటకం వెంకటేష్,ఎలుగల వెంకటేష్,పరమణి స్వామి,కనికరం వాసు సీనియర్ నాయకులు ఎలగందుల సురేష్, కోమురయ్య,పస్తాం ఆంజనేయులు,పాశికంటి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లో మెగా రక్తదాన శిబిరం



నకిరేకల్ ఏప్రిల్ 6 ( నిజం చెపుతాం): నకిరేకల్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ కమిటీ హాల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని కేర్ హాస్పిటల్ సహకారం తో ,15వ వార్డు మైనార్టీ ఇంచార్జీ ఆర్గనైజర్ ఎండి. సోహెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రతి ఒక్కరు చేయాల్సిన సామాజిక బాధ్యత అని, రక్తం సరైన సమయంలో అందకపోవడం వల్ల ఆపదలో ఉన్న ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. రక్తదానం వల్ల ఆపదలో అత్యవసర సమయాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని, ఒకరికి జీవితాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మతిన్, జాకీర్ హుస్సేన్, అక్బర్, నవీజుద్దీన్, అర్షద్, అబ్బు, వసీం, యాసిర్, ఖలీల్, యహియ, ఫయాజ్, షోయబ్, నదీం, దిల్షాద్, అతీక్ మరియు మర్రి నిఖిల్, ప్రవీణ్, భాస్కర్,చెరుకు మధు, శశి, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వివాహ మహోత్సవ కార్యక్రమం

**- స్వామివారికి తలంబ్రాలు మరియు పట్టు వస్త్రాలు బహుకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి-లక్ష్మి దంపతులు**





చౌటుప్పల్,ఏప్రిల్ 6 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ మైదానంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొని స్వామివారికి తలంబ్రాలు మరియు పట్టు వస్త్రాలు సమర్పించారు.అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం1:00 గంటల వరకు స్వామి వారి కళ్యాణ క్రతువు కొనసాగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కళ్యాణానికి హాజరైన అనేకమంది భక్తుల భక్తుల జయ జయ ద్వానాలతో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి-సంధ్య దంపతులు,దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్,గుర్రం వెంకటేష్,వర్కాల వెన్నెల-రవి గౌడ్, తూర్పాటి నరసింహ,పుర ప్రముఖులు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు-సంధ్య దంపతులు,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, మోగుదాల రమేష్ గౌడ్,బత్తుల విప్లవ్,గోశిక కరుణాకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచి కంటి భాస్కర్ గుప్తా, దాచేపల్లి ప్రకాష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,బాలకృష్ణ గౌడ్, ఊడుగు మల్లేష్ గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కామిశెట్టి శైలజ భాస్కర్,సందగళ్ల విజయ సతీష్,బాల్యం వెంకటాచలపతి, తాడూరి శిరీష-పరమేష్, మునుకుంట్ల జంగయ్య,బొబ్బిళ్ళ రాజేందర్,కాలేశ్వర్, సామెడి రాఘవరెడ్డి, బడుగు శ్రీరాములు, గోశిక రవి,గోశిక నరసింహ,వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ,రోహిత్ మిశ్రా,మరియు అధిక సంఖ్యలో పురపాలక వ్యాప్తంగా ఉన్న భక్తులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ మండల కేంద్రంలో జరిగే 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ**




మోటకొండూరు: ఏప్రిల్ 06(నిజం చెపుతాం) నెల 15వ తేదీన మోటకొండూరు మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ కొల్లూరి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా సత్యనారాయణ మాట్లాడుతూ..మీసేవలో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని,పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని,ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్,భవన నిర్మాణ కార్మిక సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బోలగాని సత్యనారాయణసలహాదారులుగా గాదెగాని మాణిక్యంఅధ్యక్షులుగా కొల్లూరి మల్లేష్,ఉపాధ్యక్షులుగా బోళ్ల శ్రీనివాస్,నల్ల రఘుప్రధాన కార్యదర్శిగా బీరకాయల మల్లేష్,సహాయ కార్యదర్శిగా బోట్ల జహంగీర్,గువ్వా వెంకన్న,కోశాధికారిగా పసుపుల నర్సింహాలతో పాటు 11మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్6,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు వడ్డేపల్లి రాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కార్యదర్శి ముద్దంగుల నరసింహ,ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీను నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి,ఉప్పల లింగస్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,కర%శీ%టోతు కిషన్ నాయక్,గునిగంటి రాజు,చిలుకూరు శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



నకిరేకల్ ఏప్రిల్ 6 ( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలో ఆదివారం శ్రీ అభయాంజనేయ దేవాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సతి సమేతంగా సీత రాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి కళ్యాణం లో పాల్గొన్నార

నకిరేకల్ పట్టణంలోని ఐశ్వర్య సాయి మందిరంలో సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై వీక్షించారు కేతపల్లి మండలం బండ పాలెం గ్రామంలో సీతా రాముల వారి గుడి ఆవరణంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ శాసన మండలి చైర్మన్ నీతి విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక నరసింహ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

**- టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్**



నాంపల్లి,రేవల్లి,ఏప్రిల్6,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివార%శీ% రెవల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 12 వద్ద ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం ను రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలు సైతం సన్నబియంతో భోజనం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు.దేశ చరిత్రలో మొదటిసారిగా రాష్ట్రంలో సన్నబియం పంపిణీ చేస్తుందన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొకరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ ఇస్తుందన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు.చంద్ర రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకొని కాంగ్రెస్ ప్రభుత్వని ఆదరించాలని కోరారు.వెంకటయ్య మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్ర రెడ్డి,కోన్రెడ్డి వెంకటయ్య మేకల రాములు,కొండల్ ఏటెల్లి వెంకటయ్య,వంగూరి చంద్రయ్యా,కొత్తగోల్ల వెంకన్న,శివ, కొండల్,సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

# శిరసనగండ్ల జాతరకు స్పెషల్ బస్సులు

- డిండి బస్టాండ్ నుండి శిరసనగండ్ల జాతరకు ప్రత్యేక బస్సులు దేవరకొండ ఆర్ టి సి డిపో ఇన్చార్జి డీఎం రామ్మోహన్ రెడ్డి.







డిండి ( గుండ్ల పల్లి) ఏప్రిల్ 06 నిజంచెపుతాం:శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నుండి మూడు రోజులపాటు శిరసనగండ్ల జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డివికె ఆర్ టి సి డిపోఇన్చార్జి మేనేజర్ డి ఎం. రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చారగొండ మండలం శిరసనగండ్ల జాతరకు ఈ నెల 6, ,9, 10 తేదీలలో ప్రత్యేక బస్సు సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు.డిండి బస్టేషన్ నుండి సిరసనగండ్లకు 70 రూ.చార్జిలు వర్తిస్తాయని ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఇట్టి అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆలేరు లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





ఆలేరు ఏప్రిల్ 06 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శివాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోరీత్సవం అంగరంగ వైభవంగా,కన్నుల పండువగా జరిగింది.భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.శివాలయం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు,సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.మంగళవాయిద్యాలు,వేద మంత్రోచ్చరణలు,భక్తుల జయజయ ధ్వనాల మధ్య జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు.అనంతరం అమ్మవారి మెడలో స్వామివారు మాంగల్య ధారణ చేశారు.ఆలయంలో పూజారి టంగుటూరి ఋషి ఆధ్వర్యంలో సీతారాముల స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న బొమ్మ మురహరి- సుమ,గోసిక గిరీష్ - సంధ్య రాణి దంపతులు కూర్చొని పెళ్లి తంతు ఎంతో ఘనంగా నిర్వహించారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు చింతకింది రామానుజం,ఎలగందుల శ్రీను,పులగం భాస్కర్,బొద్దుల శ్రీను,చిటిమిల్ల వెంకటేష్, బొమ్మ శివ లింగం,మార్గం నరహరి,కటకం సిద్దిరాజు,కన్నె వినయ్,మార్గం శ్రీను,బొద్దుల రమేష్, బాల్దే దామోదర్,పాశికంటి సంతోష్,జోగు శ్రీను,మార్గం శ్రీను,పిస్కె ఉపేందర్ మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనముగా సీతారాముల కల్యాణం

**- (శ్రీరామనవమి వేడుకలు)**

డిండి ఏప్రిల్ 6 ( నిజం చెపుతాం ) డిండి పట్టణ కేంద్రములో ఆదివారం శ్రీ చెన్న కేశవ దేవాలయంలో సీతారాముల కళ్యాణము ఘణముగా సీత రాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి కళ్యాణం జరిపించడం జరిగింది.సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై వీక్షించారు తదనంతరము భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ హనుమడ్ల కేశవులు, డిండి వర్తక సంఘము అధ్యక్షులు పోల వెంకటేష్, మహేష్, కషన్న, గుర్రం సురేష్, జైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, మల్లేష్, గాదె నరేందర్ , సముద్రాల రమేష్, సంతోష్, పొలం లక్ష్మణ్, ఏ.టి.రాధిక కృష్ణ, విజయ్ కుమార్, సతీష్, మనోహర్, శంకరయ్య, పరమేశ్, మదన్ మోహన్, జగన్, భీమ చారి, నరసింహ చారి, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు









# శాయిగూడెంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శాయిగూడెం గ్రామంలో ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వ వేడుకలు ఘన్నగ నిర్వహించారు. అనంతరం శాయిగూడెం బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాయిగూడెం మాజీ వార్డ్ మెంబర్ బైరి నర్సయ్య గౌడ్,గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్,బీజేవైఎం అధ్యక్షుడు చింతకింది శ్రీధర్,గ్రామ కార్యదర్శి ప్యారపు శివకుమార్,బీమగాని సంపత్,బుగ్గ మల్లేష్,లవన్ కుమార్,రాజు,కట్టేగొమ్ముల మధుకర్ రెడ్డి,దినేష్ మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బి.జే.పీ పార్టీ జెండా ను ఆవిష్కరించిన పూజారి కుమార స్వామి

ఆలేరు ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవన్నీ పురస్కరించుకొని ఆదివారం నాడు మండలంలోని టంగుటూరు కొలనుపాక గ్రామంలో పార్టీ జెండాను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా బిజెపి పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది పేద ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు.ఆచరణ సాధ్యం కానీ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపి పార్టీ తోనె సాధ్యమవుతుందని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కు ప్రత్యామ్నామం బిజెపి పార్టీ అని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారికృష్ణ జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్,మండల ఉపాధ్యక్షుడు మాసాపేట



రాజు,నాయకులు అంకం రాజు,మిట్టపల్లి భాస్కర్ తెరల నరసింహులు,వడ్డేపల్లి కిషన్,ఆవునురి సాయినాథ్,సందీప్,ముదిగొండ సత్యనారాయణ,జూకంటి రవి,చింతకింది నాగరాజు,కట్ట అమరేందర్ రెడ్డి,శ్యామల,శ్రీకాంత్,సిహెచ్.అనిల్,ఎలగందుల నాగరాజు,గౌతమ్ ఋషి,నీల అభిలాష్,జూకంటి స్వామి,చొప్పరి శేఖర్,కిషోర్,దూడల నాగేష్,జన్నె మైపాల్,దూడల ఎలేందర్,దూడల క్రాంతి,భరత్ తదితరులు పాల్గొన్నా

# డిండి ప్రాజెక్టు లో ఫ్లేమింగో పక్షుల సందడి

డిండి (గుండ్లపల్లి) ఏప్రిల్ 06 నిజంచెపుతాం: డిండి ప్రాజెక్ట్ లోకి విదేశీ పక్షులు రాకతో ప్రాజెక్టు కొత్త అందాలను సంతరించుకుంది. ఫ్లేమింగో పక్షుల రాకతో చూపరులకు కనువిందు చేసింది వాటి కిలకిల రాగాలు చెవులకు వినసొంపుగా వుంటుంది.దూరాప్రాంతలనుండి శీతాకాలంలో పక్షులు విరివిగా ఇక్కడకు వస్తుంటాయి.ఎన్నోయేళ్ళుగా ఈ తంతు కొనసాగుతుందని స్థానికులు తెలిపారు. సందర్శకులు ఇక్కడికి వచ్చిన రక రకాల పక్షులను చూసి మంత్ర ముగ్దులవుతున్నారు..





# బీజేపీ పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-పార్టీ జెండాను ఆవిష్కరించిన ఉట్కూరి అశోక్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 06(నిజం చెపుతాం)భువనగిరి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజు పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, పార్టీ జెండాను ఆవిష్కరించి అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ... అనంతరం ఆయన మాట్లాడుతూ...జనసంగ్ నుండి జనతా పార్టీ భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నాటి 2 సీట్లతో ప్రారంభమై నేడు సొంతంగా వివిధ రాష్ట్రాలతో పాటు కేంద్రంలో ప్రభుత్వాన్ని మూడవసారి ఏర్పాటు చేసి ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దుచేసి త్రిపుల్ తలాక్ రద్దు చేయడం సుప్రీం కోర్టులో అయోధ్య కేసు గెలిచి భవ్య రామ మందిరం నిర్మాణం చేయడం కరోనా సమయంలో భారతీయులకే కాకుండా ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడం దేశ ప్రజలు గర్వంగా చెప్పుకునే విధంగా ఒకే చోట 60 కోట్ల మంది ప్రజలు పాల్గొన్న ప్రయాగరాజ్ మహాకుంభ మేళను ప్రపంచం ఆశ్చర్య పోయేలా నిర్వహించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు అధికారం కోసం కాదు ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం భారతీయ జనతా పార్టీ మరో మారు అధికారంలోకి రావడం కార్యకర్తల వల్లే సాధ్యం అవుతుందని అలాగే సీనియర్



నాయకులకు సన్మానం చేయడం జరిగింది సన్మానం పొందిన వారిలో నర్ల నర్సింగరావు,సందెల నరసింహ,ఊటుకూరు పాండు,దొంత సుమిత్ర,చందా ఇందిరా ఈశ్వర్ గుప్తా గార్లను సన్మానించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయా దశరథ,ఆవిర్భావ దినోత్సవ జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్,జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా,ఆకవరం వైజయంతి,ఆవిర్భావ దినోత్సవ పట్టణ కన్వీనర్ పంచద్దుల బలరాం,జిల్లా కో ఆప్షన్ మెంబర్ కోళ్ల బిక్షపతి,పట్నం కపిల్'ఎండి మహమూద్,ఉడుత భాస్కర్,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,మంగు నరసింహారావు,బట్టు క్రాంతి,కానుకుంట్ల రమేష్,కట్కమోజు ఉషా కిరణ్,కొలిచలిమ మల్లికార్జున్,పెంట బోయిన నాగరాజు,రావుల సంతు,వాస నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికోద్యమ నాయకుడు బిటి రణదివే స్ఫూర్తితో ఉద్యమించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 06(నిజం చెపుతాం)భారత కార్మిక ఉద్యమ నాయకుడు బిటి రనదివే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. స్థానిక రామన్నపేట సిఐటియు మండల కార్యాలయంలో సీఐటీయు అఖిల భారత మాజీ అధ్యక్షుడు, కార్మికొద్యమ నాయకుడు బిటి రనదివే 35వ వర్ధంతి సీఐటీయు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నూతన లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. దేశ సంపదను మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీలకు దారాదత్తం చేస్తుండన్నారు. దేశంలో కార్మికుల కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కడం లేదు. కార్మికులకు ఆరోగ్య భద్రత అగమ్యగోచరంగా మారింది సిఐటియు నిర్వహించే ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అవలంబించే నిరంకుశ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు,ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 06 నుండి ఏప్రిల్ 14 వరకు సిఐటియు నిర్వహించే సామాజిక న్యాయ




వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10న విమల రణదివే, ఏప్రిల్ 11న జ్యోతిబా పూలే, ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి లను యూనియన్ లలో, అన్ని మండలాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిటి రణదీవే ఉ ద్యమ స్ఫూర్తితో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు,జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం,బందెల బిక్షం,మండల నాయకులు నకిరేకంటి రాము,వంగాల మారయ్య,గాదె కృష్ణ,మునికుంట్ల లెనిన్,భీంపాక ప్రశాంత్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీ పాఠశాలలో అంగరంగ వైభవంగా వరల్డ్ వెయిన్స్ ఇంగ్లీష్ టాలెంట్ షో సంబరాలు

**- ఆనందం వ్యక్తం చేసిన కుర్మేడు సెయింట్ మేరీ పాఠశాల ప్రిన్సిపల్ జహంగీర్**

చింతపల్లి ఏప్రిల్ 06 (నిజం చెపుతాం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు ఎక్స్ రోడ్ వద్ద ఉన్న సెయింట్ మేరీ స్కూల్ లో శనివారం రోజు ఇంగ్లీష్ టాలెంట్ షో నివసించడం జరిగింది.ఈ సందర్భంగా సెయింట్ మేరీ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు చాలా చక్కగా విద్యను అందిస్తూ సెయింట్ మేరీ స్కూల్ యాజమాన్యం చదువుతో పాటు ఆటపాటలలో కూడా చాలా ఉత్సాహంతో ఉన్నారని మా విద్యార్థులకు మేము ఎంతో చక్కగా ఇంగ్లీష్ లో మాట్లాడే విధంగా ప్రతి ఒక్క విద్యార్థిని తయారు చేస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి జహంగీర్ తెలిపారు.చుట్టూ గ్రామాలలో వస్తున్నటువంటి విద్యార్థులను ఉ న్నంత స్థాయికి చేర్చాలని మా యాజమాన్యం ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ఎండ్ జహంగీర్ తెలగడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం కుర్మేటి




కవిత, మాధురి,నాగిళ్ళ జ్యోతి,దేని, నిమ్మి,ఏకుల జ్యోతి మరియు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఇంగ్లీష్ టాలెంట్ షోను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రిన్సిపాల్ జహంగీర్ ధన్యవాదాలు తెలియజేశారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్,ఏప్రిల్ 6 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డులో అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రత్న,మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి మరియు లాల్ కృష్ణ అద్వానీలచే 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. అని అన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పాటు పాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉ



పాధ్యక్షులు రామనగోని శంకర్, ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉడుగు వెంకటేశం,కట్ట కృష్ణ,కాసుల వెంకటేష్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, బండారు మహేందర్ రెడ్డి,బుడ్డ సురేష్,బాతరాజు సంజీవ,బూత్ అధ్యక్షులు సత్తిరెడ్డి ఇటకాల దామోదర్ రెడ్డి,అన్నమోని రాజేష్,మార్గం స్వామి,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

యాదగిరిగుట్ట, ఏప్రిల్6 (నిజంచెపుతాం)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్దా బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కేవలం ఇద్దరు ఎంపీలతో ప్రస్థానం ప్రారంభించిన టువంటి బీజేపీ పార్టీ ఈరోజు వరుసగా మూడుసార్లు సంపూర్ణ అధికారంలోకి వచ్చి 300 పార్లమెంటు స్థానాలతో అధికారులు కొనసాగుతుందని అంతేకాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అయినటువంటి బీజేపీ లో నేను ఒక సభ్యుడుగా ఉండడం నాకు గర్వ కారణం ఉందన్నాడు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ రంగసత్యం,మల్లేష్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నరేష్, కిసాన్ మోర్చా రాజిరెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుచ్చి బాబు,సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ,శ్రీనివాస్,లక్ష్మయ్య , శ్రీశైలం, దేవేందర్,శ్రీను,కళ్యాణ్ ,ప్రవీణ్,పర్వతాలు, వినోద్, వంశీ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ రాష్ట్రాల ఉత్తమ మోటివేటర్ సుదర్శన్ కు సన్మానం

**- కూర వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 06(నిజం చెపుతాం)తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్ గా అవార్డు పొందిన భువనగిరి పట్టణానికి చెందిన ఎల్ఐసి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కర్నాల సుదర్శన్ ను యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో ఆదివారం సింగన్న గూడెంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ మాట్లాడుతూ...భువనగిరి ప్రాంతానికి గొప్ప గుర్తింపు తెచ్చిన సుదర్శన్ సేవలను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందన్నారు విద్యార్థులకు, యువతకు నైతిక విలువలపై,జీవిత ఆశయాలపై,జీవితంలో సమస్యలను ఎదుర్కొనే ధైర్యం కలిగించుటకు కర్నాల సుదర్శన్ కృషి చేయాలని ఆయన కోరారు. జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు ఆద్వర్యంలో సుమారు 50 రోజుల పాటు ఆన్ లైన్, రెండు రోజుల పాటు ఆఫ్ లైన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కర్నాల సుదర్శన్ ఉభయ రాష్ట్రాల ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్ గా



అవార్డు పొందడం గొప్ప విషయం అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల/కళాశాలల విద్యార్థులకు “టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్” లాంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు కర్నాల సుదర్శన్ అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సదస్సుల ఏర్పాటుకు మా వంతు సహాయ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాసాల సాయికుమార్ యాదవ్,రమేష్,సంపత్, నరేష్,వెంకటేష్,ముకేష్, శ్రీకాంత్,నవీన్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 6(నిజం చెపుతాం న్యూస్)నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో ని 164 వ బూత్ అధ్యక్షులు చిలువేరు అన్వేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణంలోని 164వ బూత్ లో బీజేపీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.అనంతరం వారు మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్ట ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో..... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహారాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్%ు% (ఆవిర్భావ దినోత్సవ నియోజకవర్గ కన్వీనర్ ) కట్ల రామచంద్రారెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట ఆవిర్భావ



దినోత్సవ కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, కో- కన్వీనర్లు సామల ప్రవీణ్ కుమార్,థౌటం నిశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామ్ చందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, శీలం సత్యనారాయణ, మహిళా మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు మార్త సంధ్యారాణి, కందగట్ల నాగరాజు పొనుగోటి రవీంద్ర చారి, వల్లాజీ నరేందర్, ఠాకూర్ శివాన్జల్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, తప్పెట్ల సతీష్, చేను నరేష్, సాయి, చిలుక కుమార్, ఎస్టి మోర్చా నాయకులు రాజేందర్, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమణీయం కమనీయం రాములోరి కళ్యాణం





**- అన్నదానం, శోభాయాత్రలు**

చందుర్తి ఏప్రిల్ 6(నిజం న్యూస్):మండల కేంద్రంతో పాటు మల్యాల, కట్టలింగంపేట, లింగంపేట, జోగాపూర్ గ్రామాల్లోని రామాలయాలలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణంలో భాగంగా మొదటగా జానకి మాత, శ్రీరాములవారిని ఎదుర్కోలుగా తీసుకవచ్చి ప్రత్యేక అలంకరణగా ఏర్పాటు చేసిన మండపంలో అర్చకుల చేత మంత్రోచ్చరణతో అంగరంగ వైభవంగా కళ్యాణం, హెూమాలు నిర్వహించారు. “మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ- దుబాయ్ గ్రూపు” సభ్యులు దాదాపు 25 వేల రూపాయల విరాళంతో గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, హనుమాన్ దీక్షాపరులు, నాయకులు దర్శించుకున్నారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ దంపతులు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6,( నిజం న్యూస్).అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి కల్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక శాసనసభ సభ్యులు డా. భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు. స్థానిక మహబూబాబాద్ సీతారాముల వారి దేవాలయం వద్ద స్థానిక శాసనసభ సభ్యులు డా.మురళి నాయక్ దంపతులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను సమర్పించినారు,సీతారాముల వారి కళ్యాణ మహెూత్సవానికి మహబూబాబాద్ పట్టణం గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అట్టి కల్యాణాన్ని వీక్షించినారు.పుణ్య దంపతులైనటువంటి సీతారాముల వారి యొక్క కళ్యాణాన్ని తమ చేతుల మీదుగా నిర్వహించడం తమకు భగవంతుని ఇచ్చినటువంటి వరంగా స్థానిక ఎమ్మెల్యే దంపతులు ఎంతో సంతోషించారు.రాములవారి ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన ఈ సీతారాముల కళ్యాణ మహెూత్సవం ఊరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములవారిని దర్శించుకోవడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రెండింతలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి పర్వాశాలకు లోను కావడం జరిగింది. కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన,



ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్,శ్రీరాముల వారి యొక్క గొప్పతనం వారి యొక్క పరిపాలన అందరికీ ఆదర్శనీయమని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది అందరికీ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# పలు దేవాలయాలను సందర్శించిన ప్రభుత్వ విప్

చందుర్తి ఏప్రిల్ 6(నిజం న్యూస్):శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మర్రిగడ్డ, జోగపూర్, లింగంపేట, కట్ట లింగంపేట గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గోన్నారు.. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



# భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవం దినోత్సవం

తొర్రూరు ఏప్రిల్ 06(నిజం చెప్పుతాం) ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అయినా భారతీయ జనతా పార్టీ దేశమే ముందు ఆ తర్వాతే దేహమైన కుటుంబం అయినా అనే సిద్ధాంతంతో జాతీయవాద భావనలతో జాతీయ సమైక్యత పట్ల నిబద్ధతతో ప్రగతిశీల దృక్పథంతో ప్రజాస్వామ్య పద్ధతులతో లౌకిక వాదాన్ని అలంబనంగా చేసుకొని రాజ్యాంగ స్ఫూర్తిని అండగా మలుచుకొని విలువలతో కూడిన రాజకీయాలతో సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా అవతరించిన భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ తొర్రూరు అర్బన్ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ అధ్యక్షుడు ఫైండ్లరాజేష్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఈ ప్రోగ్రాం కన్వీనర్ జిల్లా కార్యదర్శి కలుపుల శంకర్ ముఖ్యఅతిథి గా పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమన్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పల్లె కుమార్ ఎస్సీ మోర్చా పార్లమెంట్ ఇంచార్జ్ అలిసేరి రవిబాబు మహిళా మోర్చా అధ్యక్షురాలు దూకుంట్ల విజయ ప్రోగ్రాం కో కన్వీనర్ జలగం రవి, మండల నాయకులు గడ్డల శేఖర్, గట్ల భారత్, %దీజీవీ% అధ్యక్షుడు శీలం శ్రీనాథ్, ఔట్రిచ్ కన్వీనర్



నూకల నవీన్, గంధం రాజు, తూర్పాటిసాయి, ముకేష్, పాపుశేటి సంతోష్,శివ కుమార్, శ్రీనివాసచారి, గంధం రాజు, చలపతి రాజు, నడిగడ్డ సందీప్, హరీష్, సునీల్, సుస్రూత్, శోభ తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి దళిత మోర్చా చందుర్తి మండల అధ్యక్షునిగా పాటి సుధాకర్ నియామకం

చందుర్తి ఏప్రిల్ 6(నిజం న్యూస్): దళిత మోర్చా చందుర్తి మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైనటువంటి మల్యాల గ్రామానికి చెందిన పాటి సుధాకర్ కి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా బిజెపి పార్టీ జెండా గద్దె వద్ద జెండా ఎగురవేసి ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంపిణి చేసుకున్నారు అనంతరం దళిత మోర్చా చందుర్తి మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైనటువంటి మల్యాల గ్రామానికి చెందిన పాటి సుధాకర్ కి కార్యకర్తల ఆధ్వర్యంలొ చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీని పటిష్ట పరచి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలొ పత్తిపాక శ్రీనివాస్, సాన జలెందర్, గుర్రం నరేందర్, మోతుకు పెల్లి గంగయ్య,



దురిశెట్టి రాజు, తోట శంకర్, పంచెరుపుల దివ్య సాగర్, గొల్లపెల్లి సాయి కృష్ణ,తూమ్ గణేష్, రమేష్, రాములు, మేకల ఒసేఫ్, మోతుకుపెల్లి మధు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ నూతన (చర్లపాలెం) కమిటీ ఎన్నిక...

తొర్రూరు ఏప్రిల్ 06 (నిజం చెప్పుతాం) తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలోని మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొత్త శ్రీధర్ రెడ్డి, ఎక్కటీ వాసుదేవ రెడ్డి, జున్నుగా అనంతరెడ్డి, నూతన అధ్యక్షుడిగా సముద్రాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గజ్జి యాకన్న, కోశాధికారిగా కట్ల మునీందర్, ఉపాధ్యక్షుడిగా గజ్జి మహేష్, సహాయ కార్యదర్శిగా చీకటి అజయ్, గౌరవ సలహాదారులుగా అనుమాండ్ల యాకూబ్ రెడ్డి, సముద్రాల వెంకన్న, పులుగుజ్జ ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా రామ్మోహన్ రెడ్డి, ఎద్దు ఐలయ్య, సంతోష్, యాకయ్య, నవీన్, సైదులు, గౌస్, సతీష్, మధుసూదన్ రెడ్డి, శివ యాకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల వెంకన్న, గజ్జి యాకన్న లు మాట్లాడుతూ మణికంఠ ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులకు ఎలాంటి



సమస్య వచ్చిన ప్రతిక్షణం అందుబాటులో ఉంటూ ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా మమ్ములను ఎన్నుకోవడానికి సహకరించిన కమిటీ మెంబర్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తగూడ మండలం లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కొత్తగూడ మండల రిపోర్టర్ ఏప్రిల్ 6(నిజం న్యూస్ ) శ్రీరామనవమి పర్వదినం వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణ వేడుకలను తిలకించారు.భక్తులు కట్నకానుకలతో పాటు ఓడిబియ్యం సీతారామ కళ్యాణం లో సమర్పించారు. అనంతరం అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాలు శ్రీరామనామ స్మరణలతో మార్మోగింది.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు బీ.టి రణదీవే...

**ఎ- సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్.**



తొర్రూరు ఏప్రిల్ 06(నిజం చెప్పుతాం)కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవే తన జీవితమంతా కార్మికుల హక్కుల కోసమే పోరాడిన మహోన్నత వ్యక్తి అని.. వారి ఆశయ సాధన కోసం కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు తొర్రూరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బీ.టి రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనీయులు చూపిన బాటలో అసంఘటిత కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని... పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, బొమ్మనబోయిన కుమార్, రామకృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం





బయ్యారం:ఏప్రిల్. 06.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది.వందల మంది భక్తుల రామ నామ స్మరణతో బయ్యారం మార్మోగింది.భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన త్రేతా యుగ పురుషుడు రాముడి కల్యాణం సీతా మాతతో బయ్యారం వేదికగా ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కల్యాణ మహోత్సవానికి మండల నలు మూలాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఉదయం 9 గంటల నుంచి కల్యాణ క్రతువు ప్రారంభం కాగా 10 గంటల సమయానికి సీతారామ చంద్రుల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు.వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది.కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను ఆలయ కమిటీ వారు సిద్ధం చేశారు.సీతారాముల కల్యాణ సుముహూర్తమైన 12.02 నిమిషాలకు వేద పండితులుసుదర్శనాచార్యులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లం అద్దారు.అనంతరం మాంగళ్యధారణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తుల రామ నామ స్మరణ నడుమ సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది.మండు వేసవిలో సైతం ఆ జగదభిరాముని కల్యాణాన్ని తిలకించేందుకు జనం కిక్కిరిశారు.అధికసంఖ్యలో హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.



# రాజ్యాంగం పుస్తకం కాదు.. ఒక పవిత్ర గ్రంథం..






**- రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత.**

**- 7, 26 వార్డు(టీ - 2 క్వార్టర్స్)లల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్6: రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప గొప్ప వ్యక్తుల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం ఉదయం భూపాలపల్లి పట్టణంలోని 7, 26 వార్డు(టీ - 2 క్వార్టర్స్)లల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే ప్రెస్, మీడియాతో మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# సీతారాముల పల్లకి మోసిన మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... ఏప్రిల్ 6..నిజం చెపుతాం న్యూస్..కె.గంగవరం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో సత్యవాడ శ్రీరామనవ వేడుకలకు ప్రత్యేక పేరు పొందిది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండలంలోని సత్యవాడ కోట తదితర గ్రామాల్లో సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కోట గ్రామంలో సీతారాముల పల్లకిని మంత్రి సుభాష్ స్వయంగా మోసారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ.... సీతారాముల కళ్యాణ శోభతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం ఆనందదాయకమన్నారు. స్థానికులు,ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 6: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అనంతరం నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ నేడు బీజేపీ 45 వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటుంది, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పాయి నేతృత్వం లో 1980 ఏప్రిల్ 6 వ తేదీన బీజేపీ ఆవిర్భావం జరిగింది, ఈ నలభై నాలుగు సంవత్సరాల ప్రయాణం లో ఎన్నో విజయాలు సాధించిన బీజేపీ కార్యకర్తల కృషి , శ్రమ,త్యాగాలు, పోరాటాలు పార్టీ నీ ఈ స్థాయి కి తీసుకొచ్చి ఈ రోజు కేంద్రం లో అలాగే అనేక రాష్ట్రాల్లో అధికారం లో ఉండేలా చేశాయి, బీజేపీ నీ ఈ స్థాయి కి తీసుకువచ్చిన ప్రతి నాయకుడికి వందనాలు తెలియజేశారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్ సెల్ఫ్ లాస్ట్ అనే నినాదం తో ప్రజా సేవే లక్ష్యం గా బీజేపీ ముందుకు పోతూ అంచెలంచెలు గా ఎదిగిన రోజులు గుర్తు చేసుకుంటూ అలాంటి పార్టీ లో కీర్తి శేషులు చందుపట్ల జంగా రెడ్డి ప్రమేయాన్ని గుర్తు చేశారు. అలాంటి పెద్దల ఆశయాలే లక్ష్యం గా 140 కోట్ల మంది దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు అహర్నిశలు పని చేస్తున్న బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు సుపరిపాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీ ఎన్నో సంస్కరణలు చేస్తూ పార్టీ యొక్క ప్రణాళికలు, విధానాలు దేశం లోని అన్ని వర్గాలకు అందేలా అంత్యోదయ సిద్ధాంతం తో ముందుకు సాగుతూ దేశ ప్రగతికి కృషి చేస్తుంది,దేశం లో అవినీతి, బంధుప్రీతి, కుల మత , ఓటు బ్యాంకు రాజకీయాలను విముక్తి చేస్తూ ముందుకు సాగుతుంది అన్నారు.పార్టీ నాయకత్వం , మోదీ విసన్ తో పార్టీ రానున్న రోజుల్లో ఇలాగే దేశంలో, అన్ని రాష్ట్రాల్లో అధికారం చేపడుతూ ముందుకు సాగుతుంది అని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి, రాష్ట్ర దళిత మోర్చా నాయకులు బట్టు రవి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిప్, జిల్లా నాయకులు దొంగల రాజేందర్, దాసరి తిరుపతి రెడ్డి, పెంద్యాల రాజు, వేణు రావు, రామకృష్ణ, రవీందర్, రఘునాథరెడ్డి, ఎర్ర రాకేష్ రెడ్డి, మునీందర్, కుమార్, విప్లవ రెడ్డి, దేవేందర్, శంకర్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం...





ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 6:ఏటూరు నాగారం మండల కేంద్రంలోశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది .ఉదయం నుండే ధ్వజారోహణ భేరిరీపూజ దేవత ఆహ్వానం హెూమాలతో కళ్యాణం పనులు మొదలయ్యాయి. మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు నాగేశ్వరావు శర్మతో పాటు మరో ముగ్గురు వేద పండితులు వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపించగా వందలాదిగా భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క %శీంం% నూతి మదసూదన్, ఏఎస్పీ శివ%శీ% ఉపాధ్యాయ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్లవెంకన్న తో పాటు ఆయా పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. భక్తుల రాకతో రామాలయ ఆవరణం కిటకిటలాడింది. కళ్యాణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సమకూర్చారు .మహా అన్నదానంలో కూడా భక్తుల రద్దీ పెరగడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ అన్నదాన ప్రసాదం అందేలా చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండాసీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ సిబ్బందితో కలిసి భద్రత ఏర్పాట్లను చేపట్టారు.అలాగే కమిటీ గౌరవ సభ్యులు ఇర్సవడ్ల వెంకన్న, నాయకులు కమిటీ సభ్యులు గ్రామస్థులు,

# అన్యోన్య జీవితానికి ఆదర్శం సీతారాములు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 06 (నిజం చెపుతాం) పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,శారద రెడ్డి దంపతులు.భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి,తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులతో స్వామి వారికి కళ్యాణం చేయించారు.మొదటగా వారు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల వారి కళ్యాణం



పర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో గుడిమెట్ల వారి రామాలయం వద్ద ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం లో పీటల మీద కూర్చున్న భక్తులు కర్రీ శ్రీనివాస్ రెడ్డి జన స్పందన శ్రీను సతీమణి లక్ష్మి దంపతులచే కళ్యాణ మహోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు చింతా వీరాఘవరెడ్డి( సిరి రాఘవ) దంపతులు, ఎల్ఐసి గురవయ్య (ఈవేళ రిపోర్టర్), దొంతం శెట్టి వనుములు (గోధూళి రిపోర్టర్), భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

తుంగతుర్తి ఏప్రిల్ 6 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి తిరుమలగిరి మద్దిరాల నాగారం నూతనకల్ మండలాల్లోని గ్రామాల్లో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని భక్తులు వేకువ జామున నిద్రలేచి స్థానమాచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో సీతారాముల స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి తుంగతుర్తి రామాలయ నూతన చైర్మన్ ఎనగందుల సంజీవ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులుకాటూడి రామాచార్యులు ప్రత్యేకంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తల్లాడ కేదారి గుణగంటి రమేష్ మంజుల , రంగన్న, శ్రీకాంత్ నాయుడు బొంకూరి రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు దొంగారి గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల



రాంబాబు యాదవ్ ప్రవీణ్ రెడ్డి పెండెం రామ్మూర్తి అజయ్ కొండా రాజు, రాములు, ఉప్పుల శ్రీను, ఎనగందుల గిరి, అంబటి రాములు గణేషు, వెంకన్న, బండారు దయాకర్ పాలవరపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం ధరలు తగ్గించి రైతుల కన్నీళ్లను పెట్టిస్తున్న రైస్ మిల్లర్లు

గరిడేపల్లి ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని రైస్ మిల్లర్లు సిండికేట్ అయి రైతుల కష్టాలని దోచుకుంటున్నారు. మబ్బులు పట్టి ఒక్క చినుకు వర్షం పడకపోయినా రేటును తగ్గించేస్తున్నారు. ఇష్టా రాజ్యాంగా రైతుల కష్టాలను దోచుకుంటుర్రు. జిల్లా కలెక్టర్, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రాజకీయ నాయకులు ఇలాంటి సమయంలో రైతుల పక్షాన నిలబడి ఆదుకోవాలి. అలా కాకుండా రైతుల కన్నీళ్లకు కారణం కావొద్దు. రైతే రాజు అంటారు. కానీ రైతులు పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర అందించరు. ప్రభుత్వ ఐకెపి సెంటర్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే లేదు రైతులు బాధపడుకుంటూ పంటని అమ్మే పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి సమయంలో ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు స్పందించి గిట్టుబాటు ధర కల్పించి రైతుల పక్షాన నిలబడాలని వరి ధాన్యాన్ని పండించిన రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## వి యన్ ఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

గరిడేపల్లి ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) కీతవారిగూడెం గ్రామంలో వివిఎన్ఆర్ సేవా (చెన్నగాని వెంకట నర్సయ్య) ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం రోజు జరిగిన రక్తదాన శిబిరం రక్షా బ్లడ్ బ్యాంక్, నల్గొండ వారి ప్రోత్సాహంతో కీతవారిగూడెం గ్రామం సిపిఎం పార్టీ కాంప్లెక్స్ ఆవరణలో కార్యక్రమం ట్రస్ట్ చైర్మన్ చనగాని పురుషోత్తం, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చెన్నగాని మహేష్ మరియు ట్రస్ట్ వాలంటీర్ల చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ, ఈ రక్తదాన శిబిరం ఏ కాకుండా, ఆపదలో ఉన్న వారి కోసం ఏదైనా సహాయం చేయడానికి యువకులు విద్యావంతులు ముందుకు రావాలని కోరినారు. ఈ రక్తదానంతో ఎంతోమంది నిండు ప్రాణాలను నిలబెట్టే అవకాశం కల్పించినందుకు రక్షా బ్లడ్ బ్యాంక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి మెగా రక్తదాన కార్యక్రమానికి



విశేష స్పందన లభించి స్వచ్ఛందంగా 45 మంది పాల్గొనడం జరిగింది. వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ పిలుపుమేరకు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , యువకులు ట్రస్ట్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను జ్ఞాన వంతులుగా తీర్చిదిద్దేదే విద్య

**- సీఐ చరమంద రాజ**

హుజూర్ నగర్ ఏప్రిల్ 6 నిజం చెపుతాం న్యూస్ సమాజంలో విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దేది విద్య మాత్రమేనని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని భవిత టాలెంట్ స్కూల్ వార్షికోత్సవంలో సిఐ చరమందరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఎవరు దొంగలించలేనిది, ఎంత పంచినా తరగనిది విద్య మాత్రమేనని తెలిపారు. అలాంటి విద్యను విద్యార్థులకు అందించి, భవిష్యత్తులో వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సహించే గురువులందరికీ అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ.. మా భవిత పాటశాలలో చదివే విద్యార్థుల ఉన్నత భవిష్యతుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఆనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ముత్తయ్య, ఉపాధ్యాయులు సునీత,




నాగవీర, శిరీష, వెంకటరమణ, అనూష శిరీష, సైదయ్య, ఫాతిమా, నహీదా, విజయలక్ష్మి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

హుజూర్ నగర్ ఏప్రిల్ 6 నిజం చెపుతాం న్యూస హుజూర్ నగర్ పట్టణంలో ని 15వ వార్డులో పోలింగ్ బూత్ అధ్యక్షులు పులి నరసింహారావు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కొండ హరీష్ గౌడవిచ్చేసి పార్టీ జెండాని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పార్టీ ఆనాడు రెండు సీట్లతో ప్రారంభమై దినదినాభివృద్ధి జరుగుతూ నేడు ఈ దేశంలోని సగానికి పైగా రాష్ట్రాలలో మరియు కేంద్రంలో గత 12 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా మూడోసారి అధికారంలోకి వచ్చి దేశమే ప్రధమంగా మన భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ పార్టీ ఈ రోజున ఈ స్థాయికి చేరుకోవడానికి అనేకమంది కార్యకర్తలు మరియు నాయకులు ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలందరూ కూడా ఇంకా కష్టపడి పని చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండా గోపి, మేళ్లచెరువు లక్ష్మణ్ మరియు



కార్యకర్త సోదరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం






గరిడేపల్లి ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) శ్రీరామనవమి సందర్భంగా సీతారాములవారి కల్యాణం అంగరంగ వైభవంగా అద్భుతంగా మండలంలోని అన్ని గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. అన్ని గ్రామాలలోని భక్తులు ఈ మహాక్రతువు కు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొన్ని గ్రామాలలో మహిళా భక్తులు కొన్ని రోజులుగా గోటితలంబ్రాలను సిద్ధం చేసి స్వామివారికి సమర్పించడం జరిగింది. ముఖ్యంగా గానుగ బండ గ్రామంలోని శ్రీరామ నవమి కానుకగా సీతమ్మ తల్లికి జూలూరి వెంకటేశ్వర్లు బంగారు పుస్తెలతాడుని సమర్పించడం జరిగింది. ఇట్టి పండుగకి గ్రామ ఎంపీటీసీ పాకాల పరమేష్ అంజిరెడ్డి వెంకటరెడ్డి తదితర గ్రామ పెద్దలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న రామాలయాల వద్ద కులమతాలకతీతంగా, పేద ధనిక భేదం లేకుండా స్త్రీ పురుష భేదం లేకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## సీతారామ కళ్యాణంలో పూజలు చేస్తున్న అంజన్న స్వాములు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 6 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో అంజన్న స్వామి మందిరంలో సీతారాములకు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు చేసిన అంజన్న స్వాములు మరియు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బురి సాయిలు మాజీ ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి వీరు మాట్లాడుతూ శ్రీరామనవమి నాడు గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు చల్లగా చూడాలని శ్రీరాముని వేడుకుంటున్నారు మరియు సీతారాములకు హారతినిచ్చి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో స్వాములు సుబ్బురి మహేష్ స్వామి మొత్తం మల్ల అంజన్న స్వామి మరియు గోవింద్ రాజు రెడ్డి గురుజల దత్తారెడ్డి నడిమింటి రాజిరెడ్డి సుబ్బురి గణేష్ మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఘనంగా పూజలు చేసి శ్రీరామ అని భగవంతుని వేడుకున్నారు



## ఆస్తి పన్ను పై 5% రాయితీ. మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 ( నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం 20 25 - 26 ఆర్థిక సంవత్సరమునకు గాను అస్తి పన్ను అడ్వాన్స్ చెల్లింపు పై 5%రాయితీ ప్రకటించిందని పురపాలక సంఘం కమిషనర్ భోగేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇట్టి అవకాశం5% రాయితీ ఈనెల 30 వరకు ఉందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు 20 25 -26 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తిపన్ను ను ఈనెల 30లోపు చెల్లించి 5% రాయితీ పొందగలరని కమిషనర్ కోరారు.



## సీతారామ కళ్యాణం లో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్న టిడిపి నాయకులు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 6 (నిజం చెపుతాం)శ్రీ రామ నవమి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ డివిజన్, సీతారామ కాలనీ లో గల శ్రీ సీతరామ ఆలయ కమిటీ సొసైటీ అధ్యక్షుడు గూడురి రమేష్ గౌడ్, ఉప అధ్యక్షుడు అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి అప్పరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ మెండు శ్రీనివాస్ రెడ్డి, అడ్వయిజర్ మాజీ కౌన్సిలర్ పళ్ళె రాజ్ కుమార్ గౌడ్ కాలనీ వాసులు నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొని ఆ దేవదేవుని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, బజారు హేమంత్ గౌడ్, శివ కేపి, మధు నాయుడు పాల్గొనడం జరిగింది.



## ఆల్ ఇండియా కన్స్యూమర్ సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం

**- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా గాడిపల్లి పరమేశ్వర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) సమాజం లో నేడు ప్రతి రంగం లో కల్తీ జరుగుతున్నదని దీన్ని అరికట్టడానికి వినియోగదారులు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా కన్స్యూమర్ సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్ అన్నారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గా సీనియర్ జర్నలిస్టు గాడిపల్లి పరమేశ్వర్ ను నియమించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఆహార పదార్థాల లో కల్తీ జరుగుతున్నదని దీనివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి రాజ్య మేలుతుందని చెప్పారు సమాజం లోని వినియోగదారులు చైతన్యమైనప్పుడే మంచి జరుగు తుంది నాకేమి పట్టనట్లు వినియోగదారులు వ్యవరించకూడదని అన్నారు నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపల్లి పరమేశ్వర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు వినియోగదారులు సహకరించినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర%శీ% దనిక రాష్ట్రం నుండి తాగుబోతుల రాష్ట్రం గా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు బెల్టు షాపులు నిర్వాహన కారణమన్నారు ప్రభుత్వ ఆదాయం నెపం తో ప్రజలను



తగుబోతులుగా తయారు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వినియోగదారులు మేల్కొనవల్సిన అవసరం ఉందని పరమేశ్వర్ అన్నారు

## సీతారాముల కళ్యాణం పలు ఆలయాలలో పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) శ్రీరామనవమి పండగ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని సీతారామ కాలనీ, హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ వన్, రాఘవేంద్ర కాలనీ, బాలాంజనేయ స్వామి టెంపుల్ ఉప్పల్ ఎక్స్ రోడ్, గణేష్ నగర్ కాలనీ, వెంకటరెడ్డి నగర్ కాలనీ, కట్ట మైసమ్మ టెంపుల్ రామంతపూర్ చిలక నగర్ ఆంజనేయ స్వామి టెంపుల్లలో శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొనడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్, మించ కృష్ణ గౌడ్, రంగ భాస్కర్ గౌడ్, లింగంపల్లి ప్రభాకర్, కరిపే సంతోష్ ,హరి లక్ష్మణ్ ఇతర పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



## త్రిష్ల జ్యువెలరీ షాప్ ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ వసుంధర కాలేజ్ ఎదురుగా త్రిష్ల జ్యువెలరీ షాప్ ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు యజమాని అనిల్ జైన్ కి మంచి లాభాలతో వ్యాపారం సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలయ్య గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో,**

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఏప్రిల్ 6( నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు మార్నని ఫణింద్ర ఆధ్వర్యంలో స్కైవాక్ పక్కన రాఘవేంద్ర కాలనీ మెయిన్ రోడ్డు మీద ఉప్పల్ డివిజన్ భారత్ జనతా పార్టీ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణింద్ర మాట్లాడుతూ ఏప్రిల్ 6,1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గడిచిన 45 సంవత్సరాలలో ఎంతోమంది బిజెపి సీనియర్ నాయకులు వారి భుజస్కందాల మీద పార్టీ జెండా మోసి పార్టీని పటిష్ట పరచడం జరిగింది కాబట్టి వారి ఆలోచన విధానాన్ని మనం ఆచరణలో పెట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనమందరం అడుగు వేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసిన త్యాగదనులకు ధన్యవాదాలు తెలిపారు,బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ రెవెల్లి రాజు తీగ విఠల్ రావు ముదిరాజ్ బింగి దశరథ్ గౌడ్ జాజులు నాగేష్ గౌడ్ బలవంత చారి మేకల దయాసాగర్ రెడ్డి శ్రీధర్ గుప్తా ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్ శామీర్పేట హనుమంత్ రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి మేకల దయాసాగర్ రెడ్డి నామఅనిత మద్దెలపద్మ శ్రీనివాస్ ముదిరాజ్ ఆకుల రిషికేష్, ఆడెపు రమేష్ దువ్వాళ రమేష్ , బన్నీ శ్రీనివాస్, బూత్కూర్ రాము గౌడ్ సతీష్ గౌడ్ స్వామి గౌడ్ రాజు చారి దయాకర్ రెడ్డి



బందులు వెంకటేష్,రాహుల్, సునీల్ రవికాంత్ శారద, ప్రభ, బాలమణి, వాణి,తదితరులు పాల్గొన్నారు

## సీతారాముల కల్యాణోత్సవాలకు హాజరైన పరమేశ్వర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల ఏప్రిల్ 6 (నిజం చెపుతాం)శ్రీరామా నవమిని పురస్కరించుకొని ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణోత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ నియోజకవర్గ లోని పలు ఆలయాలు, కాలనీలలో వైభవంగా జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో పరమేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల్ నియోజకవర్గం లోని పలు కాలనీలలో దేవాలయంలో జరిగిన సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలకు పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి స్వామి వారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో లింగంపల్లి రామకృష్ణ ,ఆకారపు అరుణ్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఉపేందర్ రెడ్డి ,సందీప్ భాస్కర్ పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**- వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వరి ధాన్యం (సన్న రకం) కొనుగోలుకు సంబంధించి క్వింటాకు రూ. 500 బోనస్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సన్నాలకు బదులు దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంస్థ ఆధ్వర్యంలో రబీ 2024-25 కు గాను వరి ధాన్యం కొనుగోలు పై గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని సంబంధిత శాఖల అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని ఆమె సూచించారు. కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో, రూల్స్, గైడ్ లైన్స్ ను అందరూ అమలు చేయాలన్నారు. ఇది సీఎం జిల్లా అని, అధికారులంతా సమన్వయంతో పని చేసి కొనుగోళ్లలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లు దొడ్డు రకం వడ్లు వేర్వేరు కౌంటర్లలో కొనుగోలు చేసి, వేరు వేరు రిజిస్టర్ లలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొన్ని కోట్ల నిధులను కేటాయించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్




ఇచ్చి కొనుగోలు చేస్తోందని, ఈ విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. వెంటనే జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ఫ్లెక్సీలు, తేమను కొలుచే యంత్రాలు, రిజిస్టర్లు, ముఖ్యంగా ట్యాబ్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గైడ్ లైన్స్ ప్రకారం వడ్లను కొనుగోలు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి చాలా సమస్యలు ఉంటాయని,కానీ వాటన్నింటినీ సమన్వయంతో పరిష్కరించుకుంటూ జిల్లా రైతాంగానికి మనం మేలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్ పరంగా సమస్యలు ఎదురైనట్లు తన దృష్టికి వచ్చిందని, ఈసారి అలాంటి సమస్యలు ఏమి లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలా కాకుండా కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడితే మనం ఫెయిల్ అయినట్లే అని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు తనిఖీ చేసినా నిబంధనల అమలు కనిపించాలన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో పాన్ గల్ మండలంలోనే అత్యధికంగా వరి సాగు అవుతుందని చెప్పారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో రెండు బ్యానర్లు ఏర్పాటు చేసి, సన్న దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే తేమశాతం పరిశీలించిన తర్వాత నిర్వాహకులు గన్ని బ్యాగులను ఇస్తారని, అక్కడే తూకాలు చేయిస్తారని చెప్పారు. కేంద్రాలలో 500 బస్తాలు నిల్వ కాగానే లారీలను తెప్పించుకొని ఆ బస్తాలను లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. అవగాహన సదస్సులో అర్థం కాని విషయాలు ఏమైనా ఉంటే మళ్లీ శాఖ పరంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, ఆర్టీవో మేఘా గాంధీ, డిఆర్డిఓ మొగులప్ప తమ తమ శాఖలకు సంబంధించిన విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్ నాయక్, డి సి ఓ శంకరా చారి, డిఎమ్ఓ బాలామణి, స్థానిక మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామర గిద్ద విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, ఐకెపి అధికారులు, ఏవోలు,ఏఈఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## -శ్రీరామ నామ స్మరణలతో.. మారు మోగుతున్న ఆలయాలు..

**- కన్నుల విందుగా.. సీతారాముల కళ్యాణం**

చర్ల ఏప్రిల్ 6 (నిజం న్యూస్) శ్రీరామనామ స్మరణలతో మండలంలో ఆలయాలు మారుమోగుతున్నాయి. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలములోని ఆర్ కొత్తగూడెం లోని విజయరామ మందిరం. సత్యనారాయణపురంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం. చర్ల ఆయిల్ బంక్ సమీపంలోని అభయాంజనేయ స్వామి ఆలయం. గొమ్ముగూడెం లోని శ్రీ రామ మందిరం. పాత చర్ల లోని శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం. లోను పలుచోట్ల ఆంజనేయస్వామి విగ్రహాల వద్ద శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నారు సీతారామ కళ్యాణం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు భక్తులకు ఎలాంటి ఆటంకం జరగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో



భక్తులకు పులిహోర. ప్రసాదాలను. పానకాలను పంపిణీ చేశారు. శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు

## రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం

**- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు**

భద్రాచలం ఏప్రిల్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆయన సతీమణి గీతతో కలిసి హాజరయ్యారు. స్వామి వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం లో అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కళ్యాణోత్స వం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. అశేష భక్త జనులతో మిథిలా స్టేడియం రామనామ స్మరణతో మారుమోగుతోందిఇక తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున చైర్మన్ బీఆర్ నాయుడు భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈకళ్యాణోత్సవానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



దంపతులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,దంపతులు, సీఎస్ శాంతికుమారి,దంపతులు హాజరయ్యారు.అంతకు ముందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సరేఖ సీఎస్ శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామ య్యార్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

## శ్రీరామ నామ స్మరణలతో.. మారు మోగుతున్న ఆలయాలు..





పెద్దలు, ఆలయ కమిటీ చైర్మన్లు, పురోహితులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**- మండలంలో కన్నుల విందుగా.. సీతారాముల కళ్యాణం**

బోనకల్ ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) శ్రీరామనామ స్మరణలతో మండలంలో ఆలయాలు మారుమోగుతున్నాయి. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలములో అన్ని గ్రామాల మందిరం. లక్ష్మిపురంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం. బోనకల్, ఐదు అభయాంజనేయ స్వామి ఆలయం. చొప్పకట్లపాలెం లోని రామ మందిరం. టూటికుంట్ల లోని శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం. లోను పలుచోట్ల ఆంజనేయస్వామి విగ్రహాల వద్ద శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నారు సీతారామ కళ్యాణం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు భక్తులకు ఎలాంటి ఆటంకం జరగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర. ప్రసాదాలను. పానకాలను పంపిణీ చేశారు. శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు, ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామ



# రామయ్య సేవలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్..

**యాత్రికులకు పులిహోర మజ్జిగ పానకం పంపిణి చేసిన బివి రాజు...**




భద్రాచలం ఏప్రిల్ 6 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి దేశ నలుమూలల నుండి వచ్చిన భక్తులకు యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పలు సేవలు అందించారు.ప్రధానంగా రామాలయం రోడ్డులో ప్రత్యేకస్టాలను ఏర్పాటు చేసి యాత్రికులకు భక్తులకు పులిహోర పానకం మజ్జిగ మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి లు మాట్లాడుతూ దేశ నలుమూల నుండి వచ్చి యాత్రికులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పులిహార పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా మండే ఎండలను దృష్టిలో పెట్టుకొని పులిహారతో పాటు పానకం మజ్జిగ మంచినీళ్లను కూడా అందిస్తున్నామని. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఈ విధంగా సహాయ చేయడం ఎంతో ప్రత్యేకమని బీవీ రాజు స్పష్టం చేశారు. దక్షిణ మధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో యాత్రికులకు సేవ చేయాలని లక్ష్యంతో తానే స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యానని ఇంత మంది భక్తులకు లేదనకుండా పులిహార పానకం మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీని ఈ సందర్భంగా బీవీ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ సభ్యులు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అందించారు.

# నేత్రపర్వం సీతారాముల కళ్యాణం....







**- భద్రాద్రి కి పోటెత్తిన భక్తజనం**
**- మిధుల పురిలో సీతారాముల కల్యాణ వేడుక**
**- వేడుకకు సతీ సమేతంగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**- డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు**
**- నేడు శ్రీరామ పట్టాభిషేకం హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్**

భద్రాచలం ఏప్రిల్ 6 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో మిధుల ప్రాంగణంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుక ఆధ్యాంతం భక్తులను కనువిందు చేసింది. తరతరాలుగా ప్రతి ఏటా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా తొలుత ఉదయం 9 గంటలకు రామాలయంలోని గర్భగుడిలో ధ్రువమూర్తులకు ఏకాంతంగా అర్చక స్వాములు కళ్యాణం జరిపారు. తదుపరి భాజా భజంత్రీల సవ్వడి, సన్నాయి మేళాల సందడి, భక్తుల జయ జయ ద్వానాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పల్లకిపై ఊరేగింపుగా మిధుల మండపం వద్దకు తీసుకువచ్చారు. సీతమ్మవారిని, రాములవారిని ఎదురెదురుగా కూర్చోబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును ప్రారంభించారు. తిరు కళ్యాణము కు సంకల్పం చేసి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచనం గావించారు. దర్భ తాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రాములోరి కుడి చేతికి, సీతమ్మ వారి ఎడమ చేతికి రక్ష సూత్రాలు తొడిగారు. సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింప చేశారు.ప్రవరణ, మోక్ష బంధన, యజ్ఞోపవేతం, వరపూజ, మధుపర్కం సూత్రం తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ భక్త రామదాసు వారు చేపించిన పచ్చల పతకం రాములోరికి, చింతాకు పతకం సీతమ్మవారికి, శ్రీరామ మాడ లక్ష్మణ స్వామి వారికి అలంకరింప చేశారు. కచ్చితంగా 12 గంటలకు పుణ్య ముహూర్తం అభిజిత్ లగ్నం సమీపించగానే వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనక మహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళసూత్రాలతో పాటు, శ్రీ భక్త రామదాసు వారు సీతమ్మవారికి చేయించిన మరొక సూత్రం కలిపి మూడు సూత్రాలతో మాంగల్య ధారణ కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా జరిపారు. తదుపరి వైష్ణవ సాంప్రదాయం ప్రకారం బంతులాట, తలంబ్రాలు తదితర కార్యక్రమాలు జరిపారు. అష్టోత్తర హారతితో కళ్యాణ తంతును అర్చక స్వాములు ముగించారు. కళ్యాణం ఆధ్యాంతం అర్చక స్వాములు వేదమంత్రాలు గావించారు. కళ్యాణ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకిస్తూ తన్మయానికి లోనయ్యారు. శ్రీరామ జయరామ అంటూ జయ జయ ధ్వనాలు చేశారు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి 'రేవంత్ రెడ్డి' దంపతులుభద్రాచలంలో సాంప్రదాయబద్ధంగా ప్రతి ఏటా జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందించడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకకు హాజరయ్యారు. తొలుత రామాలయం సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మిదులా ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సమర్పించారు.శ్రీ స్వామివారి కల్యాణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కూనమనేని సాంబశివరావు, కోరం కనకయ్య,రాందాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

**భద్రాద్రికి పోటెత్తిన భక్తులు :**

భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకకు దేశ నలుమూల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా సమీప ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున భద్రాచలం తరలివచ్చారు. భక్తుల రాక కనుగుణంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. జిల్లా కలెక్టర్ జీతీష్ వి.పాటిల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, అర్చక స్వాములు వేద పండితుల సహకారంతో వైదిక క్రతువును విజయవంతంగా జరిపారు. మిధులా ప్రాంగణంలో జరిగిన కళ్యాణ వేడుకకు భక్తులు భారీగా హాజరయ్యారు. భద్రాద్రి రామున్ని బారులు తీరి మరి భక్తులు దర్శించుకున్నారు. స్థానికులు భక్తులకు అన్నదానం, పానకం, ఇతర ఆహార పదార్థాలు అందజేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు

**శ్రీరామ పట్టాభిషేకంకు ఏర్పాట్లు :**

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మిధిలా ప్రాంగణంలో శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరగనుంది. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ క్రమంలో అధికారులు హై అలర్ట్ అయ్యారు. శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు కూడా భక్తులు వేలాది సంఖ్యలో హాజరుకానున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈ వేడుకకు సంబంధించి వైదిక పరమైన ఏర్పాట్లను చేసింది.

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను



పినపాకనిజం చెబుతాం ప్రతినిధి ఏప్రిల్6 మండల కేంద్రమైన అశ్వాపురం మరియు మొండికుంట లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు మొండికుంట లో పార్టీ జెండాను ఆవిష్కరించిన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోడియం బాలరాజు మాట్లాడుతూ1980 ఏప్రిల్ 6న ఎర్పడిన భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తూనరేంద్ర మోడీ గారి నాయకత్వంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ దేశఅభివృద్ధి కొరకు అనేక సంస్కరణలను తీసుకువచ్చిందని పేర్కొన్నారు మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల నుండి పరిష్కారం కానీ ఆర్టికల్ 370 అయోధ్య రామ జన్మభూమి త్రిబుల్ తలాక్ వక్ఫ్ బోర్డ్ లాంటి అనేక సమస్యలను బిజెపి ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు బీజేపీ సిద్ధాంతకర్తలైన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల కనుగుణంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య సురకంటి లింగారెడ్డి గోసుల రాములు మాదిరెడ్డి వెంకటరెడ్డి సురకంటి మల్లారెడ్డి పసునూరి సురేష్ యాస సురేష్ రెడ్డి కోలా భాస్కర్ బండ్ల నాగేశ్వరరావు వంశీ నవీన్ కృష్ణ తదితరులు

## టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ మరియు పానకం పంపిణీ



భద్రాచలం ఏప్రిల్ 6 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం 2 వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమజ్జిగ మరియు పానకం పంపిణీ కార్యక్రమం బ్రిడ్జ్ రోడ్డు దెగ్గర జరిగింది.దాదాపుగా 3000 భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల ప్రదీప్,సెక్రటరీ ఎం.కుమార్ ట్రెజరీ ఎం.రామ్ చంద్ర ప్రసాద్ మరియు శంకర్ సింగ్,సుందర్ రెడ్డి, హరిప్రసాద్,ఉదయ్,భూషణం,విశ్వనాథ్,భాను,నాగేంద్ర, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణం నకు హాజరైన స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్



కొత్తగూడెం (జిల్లా ప్రతినిధి (సత్యనారాయణ)ఏప్రిల్ 06, (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం టౌన్ ప్రగతి నగర్ శ్రీఉమామహేశ్వర స్వామి దేవాలయంనందు శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితులు కొండవీటి దత్తాత్రేయ శర్మ, కొండవీటి కార్తికేయ కప్పర్తి శర్మ, హన్మధాదిత్య బృందము చే శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది జీ.వీ.కే. మనోహర రావు, మద్దినేని వెంకటేశ్వర్లు, రవి, ఇల్ల నాగేశ్వరరావు,గునిపాటి పుష్పలత, రమ్య, భాగ్యలక్ష్మి, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## రామ నామంతో మార్మోగిన ఊరు వాడ పల్లె పల్లెలు





ఏప్రిల్ 06: (నిజం చెపుతాం న్యూస్) వైరా ప్రతినిధి

నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో పాల్గన్నారు అన్ని గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు శ్రీరామ నామస్మరణతో ప్రతి ఇల్లు ప్రతి పల్లె పట్టణాల్లో మార్మోగాయి ఆలయ ప్రాంగణాల్లో భక్తుల సౌకర్యార్థం ఆలయాల కమిటీల వారు చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు సీతారాముల కళ్యాణాన్ని తిలకించుటకు భక్తులు ఆలయాలకు భారీ సంఖ్యలో చేరుకున్నారు భక్తులందరూ సీతారామ కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి పులకించిపోయారు శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు బెల్లం పానకం పులిహోర మజ్జిగ పంపిణీ చేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు.

# జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ సీనియర్స్ టిం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

**- ఎస్సై రవి చేతుల మీదుగా ప్రసాద వితరణ**

ఏప్రిల్ 6(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సీనియర్స్ టీం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.కె జానీ కోశాధికారి ఎస్కే బుడన్ పాష ముస్లిం జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని రామ భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు అందరికీ తెలుపుతూ కార్యక్రమాన్ని కులమతాలకతీతంగా స్వామివారి కార్యక్రమం ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో జూలూరుపాడు మండల ఎస్సై బానోత్ రవి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎస్కే జానీ మాట్లాడుతూ
శ్రీరామ కృష్ణావతారాలు శ్రీమన్నారాయణుని సంపూర్ణావతారాలు ఇందులోనూ సీతారామ లక్ష్మణులు అన్ని విధాలా మనకు ఆదర్శప్రాయులు
శ్రీరాముని దివ్యచరిత్రను కీర్తించిన వాల్మీకి ప్రపంచ వ్మాయంలో ఆది కవిగా శ్రీమద్రామాయణం ఆది కావ్యంగా ఆరాధ్యమూర్తులయ్యాయి
శ్రీరామునివంటి ఉత్తమగుణ సంపన్నుడు మరొకడు లేడని వాల్మీకియే గాదు విశ్వమంతా ముక్త కంఠంతో కీర్తించి ప్రశంసించింది
ఆ మహాగుణ సంపద దేశ కాలాలకు అతీతంగా సృష్టి వున్నంతకాలం స్థిరంగా వుంటుంది
సద్గుణసంపదతో ప్రజలను సంతోషపెట్టువాడూ కనుక ఆ మహాత్మునికి రాముడన్న పేరు సార్థకమయ్యింది
ఆరాధ్యమూర్తులూ కావడంతో సంశయం లేదు
రాముడు భారతీయులకే గాదు మానవ జాతికే ఆదర్శమూర్తి!
మానవజాతిని తీర్చిదిద్ది ధార్మిక జీవనం ఎంత మహత్త్వపూర్ణమో,ఎంత విశిష్టమైనదో ఎంతో ఆదర్శవంతమైనదో తన ప్రవర్తన ద్వారా నిరూపించిన మహాత్ముని జన్మదినమే శ్రీరామనవమి! ఇదే శ్రీరామ జయంతి
ఇట్టి వారి జయంతులు జరుపుకొని,వారి జీవితాన్ని మననం చేసుకొని అందరి సత్యధర్మాలను ఆదర్శంగా స్వీకరించి ఆచరించడానికి ఫలం దక్కుతుంది
సామాన్యంగా భారతీయులందరూ శ్రీరామ నవమిని యథాశక్తిగా ఆచరిస్తారు
కాని ఇతర పండుగలు మాదిరి అనేక భక్ష్యభోజ్యాలతో విందు భోజనాలతో ఈ పండుగను నిర్వహింపరు
కేవలం బెల్లం పానకం, నీరు, మజ్జిగ, పెసరవడపప్పు పులిహోర మాత్రమే నివేదించి స్వీకరిస్తారు
అందరికీ ఇస్తారు ఇందులకు ఏదేని కారణం వుండక తప్పదు
ఆహారనియమాలు పాటించే ఏర్పాటు చేశారు మన పెద్దలు
ఆయుర్వేదం ప్రకారం ఈ కాలంలో చలువ చేసే పదార్థాలూ సేవిస్తే జీర్ణ కోశానికి సంబంధించిన అనారోగ్యం ఏర్పడదు,జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది
శ్రీరామనవమినాడు ఎక్కువగా పెసర(వడపప్పు) నివేదించి స్వీకరిస్తారు
రాముడ్ని ధర్మాత్మతకూ, సత్యసంధతకూ ఇదొక గొప్ప నిదర్శనం





ఏకోణంలో చూచినా శ్రీరాముడు సామాన్యులకూ యోగులకూ త్యాగులకూ మొత్తం విశ్వానికే ఆరాధ్యమూర్తి
ఆదర్శమానవుడైన శ్రీరాముణ్ణి చక్రవర్తిగా పురుషోత్తముడుగా యోగీశ్వరుడుగా పరమాత్మగా ఎవరు ఎలా భావిస్తే వారికి అలా సాక్షాత్కరించి వారిని రక్షిస్తాడు -శ్రీరాముడు
అందుకే అందరూ "రామరాజ్యం"కావాలని కోర్తుంటారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య ప్రెస్ క్లబ్ సీనియర్ టీం అధ్యక్షుడు ఎస్ కే జానీ కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు కోశాధికారి ఎస్.కె బుడెన్ పాషా సహాయ కార్యదర్శి ఉసికెల రమేష్ గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ కొలిపాక చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు పుల్లారావు సభ్యులు గోగుల వెంకటేశ్వర్లు జస్వంత్ కుమార్ కాశీ మల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టి పి జి పీడబ్ల్యు యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గా గోపాలరావు ఎన్నిక

ఏప్రిల్ 6 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి టి యు సి ఐ అనుబంధం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( తీపిజి పిడబ్ల్యు యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి గా గోపాలరావు ఎన్నికైనట్లు ఆదివారం ఆయన ప్రకటన లో తెలియజేశారు ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహించి,గత పోరాటాలను సమీక్షించుకొని నూతన కమిటీని ఎన్నుకొన్నట్లు గోపాలరావు తెలిపారు. రాష్ట్ర మహాసభలలోఅధిక సంఖ్యలో పాల్గొన్న కార్మికులు టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఉపాధ్యక్షులు హన్మేష్ ల సమక్షంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నట్లు గోపాలరావు తెలిపారు తనతో పాటు జిల్లా నుంచి మణుగూరు కు చెందిన ముత్తయ్య ను రాష్ట్ర కమిటీ సభ్యుడు గా ఎన్నికున్నారని ఆయన తెలిపారు.ఈ మహాసభలలో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవటం జరిగిందని గోపాలరావు తెలిపారు మె 20 న దేశ వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం చేపట్టిన సమ్మె ను జయప్రదం చేయాలని,
పంచాయతీ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం 15000 /-19500/- 22,750/- చొప్పున గ్రామ పంచాయితీ వర్కర్స్కు కు పెంచి అమలు చేయాలని. మల్టీ పర్పస్ జీవో 51రద్దు చేసి,గ్రామ పంచాయితీ లో పనిచేసే ప్రతి కార్మికునికి పీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ 10 లక్షల ఇన్సూరెన్స్ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని,




సాధారణ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని. ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా నెల నెలా వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) రాష్ట్ర మహాసభలలో తీర్మానాలను ఆమోదించినట్లు,ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 17 జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని రాష్ట్ర మహాసభలు పిలుపు ఇచ్చిందని,కార్మికులు ధర్నా కార్యక్రమంలో అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోపాలరావు కోరారు.

# మన్మద్ లో సీతరాముల కళ్యాణ మహొత్సవం

లోకేశ్వరం ఏప్రిల్ 6 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని మన్మధ గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు అర్చకులు. శోభయాత్రను నిర్వహించి కోదండ రామునికి ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదాన్ని నిర్వహించారుబామ్ని కే గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు, భజన కీర్తనలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సభ్యులు పడగంటి రమాదేవి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు రమాదేవి కి మరియు తీర్థ ప్రసాద ధాత



శాపురం గంగాధర్ కు శాలువాతో సన్మానించారు. అనంతరం మహా తీర్థ ప్రసాద ము భక్తులకు అందజేశారు.

# బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని దేవాపూర్ గ్రామం లో బీజేపీ పార్టీ శ్రేణులు బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల కోసం సంస్కృతి సంప్రదాయాలను తన భుజాల మీద మోస్తూ దేశం లో గల అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయం గా బీజేపీ పార్టీ ముందుకు వెళ్తుందని దానికి అనుగుణంగా నే ప్రజలు కూడా బీజేపీ పార్టీ కీ ఎక్కడికీ వెళ్లిన బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు అనంతరం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో లో శ్రీ రామ నవమి సందర్భంగా శోభయాత్ర ను నిర్వహించారు ఈ కార్యక్రమం లో బీజేపీ యువమోర్చ తలమడుగు మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్ కిసాన్ మోర్చ అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ శానం శ్రీనివాస్ రేగుల మోహన్ పిట్ల శేఖర్ పోరన్ల రాములు పోతుగంటి అశోక్ శాగంటి విష్ణ శ్రీనివాస్



బుచ్చి బాబు సాయి విష్ణు ప్రదీప్ రాజు సతీష్ రాకేష్ గంగయ్య బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామ నామ స్మరణ తో పులకించిన ఆలయాలు

**- మండలం లోని పలు ఆలయాల్లో వైభావంగా శ్రీ రామ నవమి వేడుకలు**

తలమడుగు ఏప్రిల్ 06(నిజం చెపుతాం ): శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్ర నామ తత్యుల్యం రామ రామ వరాననే. ఎటు చూసినా ఎటు విన్న రామ శ్రీరామ జగదాభి రామ అంటూ రామున్ని వేడుకున్నారు భక్తులు. శ్రీ రామ నవమిని పురస్కరించుకొని తలమడుగు మండల కేంద్రం తో పాటు కొత్తూరు రుయ్యాడి కజ్జర్ల దేవాపూర్ తో పాటు పలు రామాలయాల్లో వైభవం గా శ్రీ రామ నవమి వేడుకలు నిర్వహించారు ఉదయం నుండే భక్తులు ఆలయాలకు పొట్టేత్తరు ప్రత్యేక పూజలతో పుష్పల అలంకరణ తో ఆలయలు సుందర సుమనోహరంగా కన్నులకు కనువిందు చేశాయి శ్రీరామ కల్యాణ మహొత్సవాన్ని భక్తులు కన్నులరా విక్షించారు వరుడు శ్రీ రాముడు వధువు సీతమ్మకు పెళ్లి ముహూర్తన వేద పండితులు శాస్త్రోక్తంగా పెళ్లి నిర్వహించారు ఆలయలు అసంతం జై రామ్



జై జై శ్రీరామ్ అనే పలుకులతో మారు మ్రోగాయి సాయంత్రం సమయం లో తలమడుగు మండల కేంద్రం తో పాటు ఇతర గ్రామాల్లో శోభయాత్ర ను నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్య లో హాజరై శోభయాత్ర ను విజయవంత చేశారు రామ నవమి సందర్భంగా పలు ఆలయాల్లో అన్నదానం నిర్వహించారు

# సామ్రాట్ అశోక చక్రవర్తి అడుగుజాడల్లో ప్రజలందరూ నడవాలి

**- కుంటోల్ల వెంకటస్వామి నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 06(నిజం చెపుతాం)ఆదివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోపి నగర్ లో గల నిర్మల్ బుద్ధ విహార్ లో బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్ఞాన దీక్ష లో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథ పఠనం చేయడం జరిగింది. సామ్రాట్ అశోక్ చక్రవర్తి జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, సామ్రాట్ అశోక్ చక్రవర్తి చిత్రపటానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వల్నాలు చేసి పూలమాలలు వేయడం జరిగింది. పంచశీల ప్రార్థన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామ్రాట్ అశోక్ చక్రవర్తి ప్రపంచ శాంతి మూర్తి తాతాగత్ గౌతమ బుద్ధుడు శాంతి మార్గంలో నడిచినటువంటి ఆ మహనీయుల మార్గంలో మనమందరం నడవాలని అన్నారు గౌతమ బుద్ధుడు సామ్రాట్ అశోక్ చక్రవర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాటల్లో నడవాలని అన్నారు. ఈ



కార్యక్రమాలలో బుద్ధ విహార్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోల్ల వెంకటస్వామి, మధుకర్ మునేశ్వర్, సలహాదారులు వెలుమల ప్రభాకర్, దడొల్ల క్రాంతి కిరణ్, కార్యవర్గ సభ్యులు రావుల గంగన్న, భగత్ నారాయణ, మధుకర్ గై క్వాడ్, సంఘర్ష్ గైక్వాడ్, కుంటోల్ల సంఘమిత్ర, లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర





**- పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం**

**- పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**

తలమడుగు ఏప్రిల్ 06(నిజం చెపుతాం ): రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు రాహూల్ గాంధీ జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మరియు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తలమడుగు మండలంలోని ఉండం గ్రామం నుండి సుంకిడి వరకు నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ను కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి గణేష్ రెడ్డి హాజరు అయ్యారు. వారు మాట్లాడుతూభారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడం మే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని అన్నారు రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ లాంటి మహనీయులు వారి గొప్ప ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు పూలే గాంధీ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా ధ్యేయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తలమడుగు మాజీ జడ్పీటీసీ బాబన్న మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి మండల యూత్ అధ్యక్షులు సాయి కిరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి షారూక్ లింగన్న రమేష్ రెడ్డి నారాయణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి తోనే దేశ అభివృద్ధి

– ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

మర్యాదలాబాద్ బ్యూరో ఏప్రిల్ 06 (నిజం చెపుతాం)బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. ఎక్కడో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకొరావడం మోదీ నాయకత్వం వల్లే సాధ్యం అయిందని అన్నారు. ముచ్చట మూడో సారి అధికారంలోకి వచ్చి, ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తి గా ఎదిగేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పార్టీ పటిష్టతకు భరతమాతకు నిస్వార్థ సేవలు చేసి తమ జీవితాలను త్యాగం చేసిన పార్టీ వ్యవస్థాపక సభ్యులకు, కోట్లాదిమంది నిస్వార్థ కార్యకర్తలను గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించడం కొరకు కృషిచేసిన ప్రతీ ఒక్కరిని గుర్తుచేసుకోవాలని, వికసితభారత్ 2047



లక్ష్యాన్ని సాధించడానికి మనమంతా సంకల్పాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్య నారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తో పాటు కౌన్సిలర్లు, పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 06 (నిజం చెపుతాం) మన తెలంగాణ రాష్ట్ర రెవెన్య మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ పల్సి గ్రామస్తుడు స్వర్గీయ శీల్యం దూర్వతి ఇతరులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లడం జరిగింది. యాత్రికులు భగవంతుని దర్శనానికి వెళ్లారు ఇతను ఒక్కడు బస్సులో కూర్చున్న సమయంలో ప్రమాదవశాత్తు బస్సు దగ్ధం జరిగింది అతను కూడా బస్సులో చనిపోయాడు ఇతనిది బీద కుటుంబం కుటుంబ సభ్యులు చాలామంది ఉన్నారు ఇతని కుటుంబ సభ్యులకు రెండు ఇండ్లు మంజూరు చేయాలని వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేయాలని, మరియు కుప్టి లో 20-03-2025 న జల్దేకర్ శ్రీనివాస్ %ం/శీ% రాములు గారి ఇల్లు పూర్తిగా కాలిపోయింది ఇతనికి ఇళ్లు మంజూరు చేస్తూ ఆర్థిక సహాయం ప్రభుత్వం తరఫున చేయాలని, మరియు ఇటీవల ఓలా కుంటాల మండలం హాలో ముగ్గురి అన్నదమ్ములు వడ్రంగి మృతి చేస్తూ జీవనం



గడుపుతున్నారు ప్రమాదవశాత్తు వారి ముగ్గురి వర్క్ షాప్స్ కాలిపోయినాయి. వీరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఆర్థిక సాయం చేయాలని మంత్రివర్యులకు కోరనైనది మంత్రి రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా నివేదిక తెప్పించుకుని తప్పకుండా సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# నిర్మల్ భైంసాలో శ్రీ రామ నవమి సందర్భంగా శోభా యాత్ర భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 06(నిజం చెప్పుతాం)శోభాయాత్ర సందర్భంగ భారీ పోలీసు భద్రత నిర్మల్ పట్టణం లో దేవరకోట నుండి ప్రారంభం అయ్యి పట్టణం లో తిరిగి దేవరకోటలో ముగుస్తుంది. భైంసా పట్టణం లో గోశాల నుండి బయలు దేరి రామ్ లీలా మైదానం లో ముగుస్తుంది. 690 మంది పోలీసులతో భారీ బందోబస్తు తో శోభాయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ.జానకి షర్మిల తెలిపారు..భైంసా లో శోభాయాత్ర మార్గం లో ఉన్న సీసీటీవీ లను పోలీస్ స్టేషన్ పరిధి లొ గల కంట్రోల్ రూం లో అనుసంధానం చేసి గట్టి నిఘా ను ఏర్పాటు చేయటం జరిగింది.జిల్లా ఎస్పీ ఉదయం నుండి స్వయంగా అన్ని ఏర్పాట్లను పరిక్షిస్తున్నారు.భైంసా పట్టణ శోభయాత్ర సందర్భంగా ఉదయం 10.35 గంటలకు శోభాయాత్ర కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎస్పి మరియు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ తో



శోభయాత్ర ను గోశాల లో పూజా కార్యక్రమం మరియు హారతి ఇచ్చి ప్రారంభించటం జరిగింది.

# టిఎస్జేయూ జిల్లా ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ వలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 06(నిజం చెపుతాం)తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ వలి ని నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ శనివారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్ సమక్షంలో వలికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతంగా నియమితులైన



మొహమ్మద్ వలి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి , హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, జగన్, మారపెల్లి చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 06 నిజం చెప్పుతా%శీ%)శ్రీ రామ నవమి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. అనంతరం నిర్మల్ జిల్లా హిందూ వాహిని – భజరంగ్ దల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డివిజన్ ఏఎస్పీ రాజేష్ మీనన్, హిందూ వాహిని ప్రాంత సంఘటన మంత్రి యాదిరెడ్డి, ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు యోగేష్ ప్రభు, జాదవ్ విఠల్, హిందూ సంఘాల ప్రముఖులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

